# రేపటినుంచి మహిళా వైద్య శిబిరం

కోడంబాక్కం, ఫిబ్రవరి 27 (ఆన్‌లైన్): అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆళ్వార్‌పేటలోని శ్రీరామచంద్ర మెడికల్ సెంటర్ ఆధ్వర్యంలో మార్చి 1 నుంచి 3 వరకు పోరూర్‌లోని ఎస్ఆర్ఎంసీ ప్రాంగణంలో మహిళ ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నారు. ఈ శిబిరంలో భాగంగా క్యాన్సర్, ఆర్థోపెడిక్స్, ప్లాస్టిక్ సర్జరీ, కాస్మోటాలజీ, కార్డియాలజీ, డయాబెటాలజీ, నెఫ్రాలజీ, యూరాలజీ, వాయిస్, వినికిడి సమస్యలపై వైద్య పరీక్షలు నిర్వహిస్తారని నిర్వాహకులు పేర్కొన్నారు. రొమ్ము ఎక్స్‌రే, అల్ట్రా సోనోగ్రామ్, ఈసీజీ, హెచ్‌బి, యూరిన్, బ్లడ్‌షుగర్ తదితర పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తారు. ఈ శిబిరం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు జరుగుతుంది. వివరాలకు ఫోన్ నెంబర్ 044-24662777, 24984949లలో సంప్రదించవచ్చు.

Al wa
on